విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

సోమవారం 28 ఏప్రిల్ 2025 8 పేజీలు

పోరాటాల పురిటిగడ్డ ఒంగోలులో

సీపీఐ రాష్ట్ర మహాసభలు

- ఆగస్టు 20నుంచి 24తేదీల్లో నిర్వహణ
- రాష్ట్ర నాయకత్వాన్ని అందించడంలో జిల్లాకు గొప్ప చరిత్ర : రామకృష్ణ

విశాలాంధ్ర-ఒంగోలు :

ఆగస్టు 20వ తేదీ నుండి 24వ తేదీ వరకు పోరాటాల పురిటి గడ్డ అయిన ఒంగోలులో సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలు నిర్వహించేందుకు సీపీఐ రాష్ట్ర సమితి నిర్ణయించుకున్నట్లు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ పేర్కొన్నారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో సీపీఐ రాష్ట్ర 28వ మహాసభల ఆహ్వాన కమిటీ ఏర్పాటు సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కే.రామకృష్ణ మాట్లాడుతూ శతజయంతి సందర్భంగా ఒంగోలులో జరిగే సీపీఐ 28వ రాష్ట్ర మహాసభలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. వామపక్ష ఉద్యమంలో రాష్ట్రానికి అత్యధిక రాష్ట్ర నాయకత్వాన్ని అందించిన జిల్లా ప్రకాశం జిల్లా అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీ రాష్ట్ర కార్యదర్శి బివి రాఘవులు, అఖిలభారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.వెంకయ్య, ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేవివి ప్రసాద్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు, విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మానం ఆంజనేయులు, డీహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు వంటి రాష్ట్ర నాయకత్వాన్ని అందించిన ఘనత ప్రకాశం జిల్లాది అన్నారు. 92 వసంతాల అన్న నల్లూరి వెంకటేశ్వర్లు నాయకత్వంలో పార్టీ వంద సంవత్సరాల వేడుకలలో, ఒంగోలులో సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు నిర్వహించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అన్ని వర్గాల వ్యాపారవేత్తలు తమ సహాయ సహకారాలు పూర్తిస్థాయిలో అందించి రాష్ట్ర మహాసభకు సహకరించవలసిందిగా ఈ సందర్భంగా కోరారు. గతంలో ఎన్నడూ లేనంత విధంగా దేశం సంక్షోభంలో ఉందన్నారు. దేశంలో ఒడిదుడుకులు ఉన్నా, యుద్ధాలు జరిగినా అన్నిటిని తట్టుకొని నిలబడి అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. అయితే కాశ్మీర్లోని పహల్గాం ఘటనతో దేశంలో విష బీజాలు పడినట్లు అర్థమవుతుందన్నారు. టెర్రరిజానికి ఈ ఘటన పరాకాష్ట అన్నారు. అయితే ఈ ఘటనలో సయ్యద్ హుస్సేన్ అనే ముస్లిం యాత్రికులను కాపాడేందుకు శక్తివంచన లేకుండా పోరాడి బలయ్యారు అంటారు. దేశంలో హిందువులు, ముస్లింలు, క్రిస్టియన్లు, సిక్కులు ఐక్యంగా ఉన్నారని తెలిపారు. అయితే ఆ తర్వాత కాలంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని అందరూ స్వాగతించారు అన్నారు. ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేసి దేశ హెూం శాఖ మంత్రి అమిత్ షా భద్రతా లోపం కారణంగానే ఈ ఘటన జరిగిందని ఒప్పుకోవటం శుభపరిణామం అన్నారు. అయితే ఈ సమావేశానికి ప్రధాని మోడీ గైడ్ హాజరై బీహార్ ఎన్నికల సమావేశాలలో పాల్గొనటం దుర్మార్గమన్నారు. మోడీకి దేశ ప్రజల ప్రాణాల కన్నా, ఓట్లకే అధిక ప్రాధాన్యత మిగతా 2 లో ...

రూ.3లక్షల విరాళం అందిస్తా

సీనియర్ జర్నలిస్ట్ బేతాళ శ్రీనివాసరావు

అర్హులందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి

- కూటమి పాలనలో డ్వాక్రా మహిళలకు మంచి రోజులు
- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి

విశాలాంధ్ర-ఒంగోలు :

అర్హులైన ప్రతి ఒక్కరికి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు కల్పించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఉపాధి హామీ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో నరేగా మరియు డ్వాక్రా అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు,చేపడుతున్న పనులు తదితర అంశాలపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన పేదలందరికీ జాబ్ కార్డులు మంజూరు చేసి పని కల్పించాలన్నారు. పనిచేసే ప్రాంతంలో కూలీలకు ప్రభుత్వ నియమ నిబంధన ప్రకారం అన్ని వసతులు ఉండేటట్లు చూడాల న్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పని దినాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి పనులు కల్పించేందుకు ఎక్కువ అవకాశం కల పనులపై దృష్టి సారించాలని, ఉపాధి కూలీలకు వంద రోజుల మిగతా 2 లో ...

అలరించిన నాటిక పోటీలు

విశాలాంధ్ర - మార్టూరు :

శ్రీకారం రోటరీ కళాపరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 24,25,26 తేదీలలో మార్టూరులో నిర్వహించిన తెలుగు రాష్ట్రాల స్థాయి నాటిక పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. మూడు రోజుల పాటు రెండు తెలుగు రాష్ట్రా నుంచి హాజరైన కళాకారులు నాటికలు ప్రదర్శించి అబ్బురపరిచారు. నాటిక ప్రదర్శనలకు సంబంధించిన 20 కేటగిరీలకు గాను ఆరు కేటగిరీలలో బహుమతులను కైవసం చేసుకుని న్యూ స్టార్ మోడ్రన్ థియేటర్ విజయవాడ వారి కపిరాజు నాటిక అగ్రస్థానంలో నిలిచింది.నాలుగు కేటగిరీలలో బహుమతులు పొంది కళానికేతన్ వీరన్నపాలెం వారి ఋతువులేని కాలం నాటిక ద్వితీయ స్థానంలో నిలువగా, మూడు కేటగిరిలలో బహుమతులు సాధించి విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారి స్వేచ్ఛ నాటిక తృతీయ స్థానంలో నిలిచింది. కపిరాజు నాటికకు సంబంధించి ఉత్తమ ప్రదర్శన, ఉత్తమ దర్శకుడిగా ఎమ్మెస్ చౌదరి బహుమతులు అందుకోగా ఉత్తమ సహాయ నటుడిగా పవన్ కళ్యాణ్, ఉత్తమ మేకప్‌మెన్‌గా దినేష్, పవన్ కుమార్,దిలీప్‌లు రెండు ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. కళానికేతన్ వీరన్నపాలెం వారి రుతువులేని కాలం నాటికకు గాను తృతీయ ఉత్తమ ప్రదర్శనతో పాటు ఉత్తమ రచయితగా అగస్త్య, ఉత్తమ హాస్యనటునిగా సురేంద్రబాబు మిగతా 2 లో ...

అరకొరగా వైద్యసేవలు

- గ్రామాల్లో అవగాహన కల్పించని వైద్య సిబ్బంది
- మండిపడుతున్న రోగులు
- పట్టించుకోని అధికారులు, పాలకులు

విశాలాంధ్ర-పొన్నలూరు :

ప్రభుత్వ వైద్యశాల ఉన్నతాధికారుల నిర్లక్ష్యం పాలకుల అలసత్వంతో పొన్నలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల పనితీరు ఆడిందే ఆట పాడిందే పాట అన్నట్టుగా ఉంది. ఈ ఆస్పత్రిలో వైద్యులు సకాలంలో అందుబాటులో లేక వైద్యమందక రోగులు అవస్థలు పడుతున్నారు. వైద్యులు ఇష్టానుసారంగా విధులకు రావటంతో రాత్రి సమయంలో ప్రమాదాల్లో గాయపడి ఆస్పత్రికి వస్తే సకాలంలో వైద్యులు ఉండటం లేదు మొత్తం వైద్యులు నలుగురు ఉంటే ఇద్దరు పొన్నలూరు ప్రభుత్వ వైద్యశాలలో మరో ఇద్దరు చెరుకూరు వైద్యశాలలో ఉన్నారు. అసలే వేసవికాలం ఈ ఎండ వేడిమి తట్టుకోలేక ఎప్పుడు ఏమి జరుగుతుందని వృద్ధులు భయపడుతున్నారు. గ్రామాలలో క్షేత్రస్థాయిలో వృద్ధులకు, పిల్లలకు కానీ వడదెబ్బ తగలకుండా ముందుగా ఎక్కడ గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లేదు. మండలంలో 15 మంది ఏఎన్ఎంలు, 35 మంది ఆశా వర్కర్ల ఎంఎల్ హెచ్ పిలు 15 మంది ఉన్న ఎక్కడ వేసవి కాలం గురించి అవగాహన కార్యక్రమాలు గ్రామాలలో కనపడటం లేదు. ఏదో తూతూ మంత్రంగా కొన్ని గ్రామాలలో సరిపెడుతున్నారు, కొందరు రోగులు అయితే ప్రభుత్వ వైద్యశాలలో వెళ్ళటానికి సుమకం చూపటం లేదు. రోగులు దగ్గరలో ఉన్న ఆర్ఎంపీ డాక్టర్లను లేక సమీప దూరంలో ఉన్న ప్రైవేట్ మిగతా 2 లో ...

విశాలాంధ్ర epaper.visalaandhra.com సోమవారం 28 । ఏప్రిల్ । 2025

అరకొరగా వైద్యసేవలు

(మొదటిపేజీ తరువాయి)

హాస్పిటల్‌లో జాయిన్ అవుతున్నారు. కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సకు ససేమిరా అంటున్నారు. రాబోయే రోజుల్లో వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు రాకుండా ఉండటానికి గ్రామాలలో ముందుగా ఎక్కడ తగు చర్యలు కానీ అవగాహన కార్యక్రమాలు గాని నిర్వహించటం లేదు, ప్రపంచ ఆరోగ్య దినోత్సవం, ప్రపంచ మలేరియా దినోత్సవం వంటి కార్యక్రమాలలో ర్యాలీ నిర్వహించినట్టు డబ్బా కొట్టుకోవడమే కానీ ఎక్కడ గ్రామాలలో ర్యాలీలు నిర్వహించడం లేదు. గ్రామాలలో సీజనల్ వ్యాధుల పట్ల ఎటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం లేదని గ్రామాలలోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు వేలకవేలు ఖర్చు చేసి ఎంతో విలువైన మందులను ప్రభుత్వ ఆసుపత్రులకు పంపిస్తుంటే, గ్రామాలలో అవగాహన లేకపోవటం వలన, రోగులు భయపడి ప్రైవేట్ ఆస్పత్రులకు పరుగులు తీసి వేలకవేలు ఖర్చుపెట్టి ధనం వృధా చేసుకుంటున్నారు.ఇకనైనా ప్రజాపాలకులు సంబంధించిన అధికారులు పట్టించుకోని తగు చర్యలు తీసుకోవాలని గ్రామాలలోని ప్రజలు కోరుచున్నారు.

అర్హులందరికీ ఉపాధి హామీ పనులు కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

పని దినాలను పూర్తి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం కింద రైతులకు పంపిణీ చేసే మొక్కల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం నిబంధనలను పాటిస్తూ పనులను చేపట్టాలని,లక్ష్యాల సాధన లో నిర్లక్ష్యం తగదన్నారు. ఉపాధి హామీ పెండింగ్ బిల్లులు కూడా త్వరలో చెల్లిస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. మంత్రి డ్వాక్రా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీపం పథకం ద్వారా అర్హులైన మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేశామన్నారు. ప్రభుత్వం డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు.

బర్లీ పొగాకుకు రూ.18 వేలు ధర ప్రకటించాలి

విశాలాంధ్ర-ఒంగోలు : బర్లీ పొగాకును గత సంవత్సరం లాగే క్వింటా రూ. 18 వేలకు కొనుగోలు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి క్యాంపు కార్యాలయంలో సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కంపెనీ ప్రతినిధుల ఇచ్చిన హామీల మేరకు ఈ ఏడాది రాష్ట్రంలో చిన్న సన్న కారు రైతులు నల్లబర్లీ సాగు చేశారన్నారు. తీరా పంట చేతికి వచ్చి అమ్ముకునే సమయంలో వ్యాపారులు బర్లీ పొగాకు సాగు రాష్ట్రంలో గనినీయంగా పెరిగిందని, డిమాండ్ లేని కారణంగా తక్కువ ధరలకే కొనుగోలు చేయవలసి వస్తుందని చెప్తూ మోసపూరితంగా అతి తక్కువ ధరలకే బర్లీ పొగాకును కొనుగోలు చేస్తున్నారని వివరించారు. గత ఏడాది క్వింటా రూ. 18 వేలుకు కొనుగోలు చేస్తే, ఈ ఏడాది మూడు, నాలుగు వేలు కూడా ఇవ్వటం లేదని పేర్కొన్నారు. బర్లీ పొగాకును పొగాకు బోర్డు పరిధిలోకి తీసుకురావాలని, వ్యాపారులు కొనుగోలుకు చేయకపోతే ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ప్రభుత్వం బర్లీ పొగాకును కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన మంత్రి మాట్లాడుతూ బర్లీ పొగాకు గిట్టుబాటు ధరల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా ఉన్నారని తెలిపారు. ఈ పార్టీకి ముఖ్యమంత్రి కార్యాలయ కార్యదర్శి పొగాకు కొనుగోలు వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించి ఉన్నారని తెలిపారు. బర్లీ పొగాకు తో పాటు సిగరెట్లు తయారీ లో ఉపయోగించే వర్జీనియా పొగాకు ధరల పై కూడా రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రికి ఈపాటికి నివేదించానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీన వర్గాలు సాగుచేసిన బర్లీ పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జె జయంతి బాబు, నల్లమడ రైతు సంఘం అధ్యక్షులు డాక్టర్ కొల్లా రాజమోహన్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన నాటిక పోటీలు

(మొదటిపేజీ తరువాయి)

సురభి పూజిత ప్రత్యేక బహుమతులు అందుకున్నారు. విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్ హైదరాబాద్ వారి స్వేచ్ఛ నాటికకు గాను ఉత్తమ నటుడిగా గోవాడ వెంకట్, మంజు భార్గవి ప్రత్యేక బహుమతి తో పాటు ఉత్తమ ద్వితీయ ప్రదర్శనగా ఎంపికైంది. యంగ్ థియేటర్ ఆర్ట్స్ విజయవాడ వారి 27వ మైలురాయి నాటికలో ఉత్తమ నటిగా సురభి ప్రభావతి, ప్రత్యేక బహుమతిని కిరణ్ అందుకున్నారు. అరవింద ఆర్ట్స్ తాడేపల్లి వారి విడాకులు కావాలి నాటికకు గాను ఉత్తమ విశిష్ట నటునిగా గంగోత్రి సాయి, ఉత్తమ రంగాలంకరణకు గాను ప్రసాద్, హనీఫ్‌లు బహుమతి అందుకున్నారు. శ్రీ సాయి ఆర్ట్స్ జనరల్ బోగీలు నాటికలో సిఐ పాత్రధారి గోపరాజు విజయ్ ఉత్తమ విలన్ గా బహుమతి పొందగా, చైతన్య కళా స్రవంతి విశాఖ వారి(అ')సత్యం నాటికలో ఉత్తమ క్యారెక్టర్ యాక్టర్ గా బాలాజీ నాయక్, మైత్రి కళానిలయం విజయవాడ వారి బ్రహ్మస్వరూపం నాటిక ప్రత్యేక ప్రదర్శన గాను బహుమతులు అందుకున్నారు. విజేతలకు న్యాయ నిర్ణేతల ఆధ్వర్యంలో ఎఫర్ట్ సంస్థ డైరెక్టర్ జెవి.మోహన్ రావు, శ్రీకారం రోటరీ కళాపరిషత్ ప్రతినిధులు, మార్టూరు రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు మద్దు మాల కోటేశ్వరరావు, మాదాల సాంబశివరావు, ఈశ్వర ప్రసాద్, లక్ష్మయ్య బహుమతి ప్రధానం చేశారు.

టీడీపీ గ్రామ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నిక

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని చోడవరంలో గ్రామ పార్టీ అధ్యక్షునిగా సానా బాలకోటయ్య, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరి కుంట యేసును ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు టిడిపి మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకట సుబ్బారెడ్డి నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, కొండు విజయభాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సానా జైపాల్‌రెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర మహాసభలు

(మొదటిపేజీ తరువాయి)

ఇవ్వటం ప్రతి ఒక్కరూ బిజెపి ఆలోచన తీరును అర్థం చేసుకోవచ్చన్నారు. పాకిస్తాన్ లో బలవర్ బుట్టో సింధు నీటిని ఆపితే రక్తం ఏరులై పారుతోందని రెచ్చగొట్టే ప్రకటనలు చేయటం దుర్మార్గమన్నారు. అలాగే రాష్ట్రంలో చంద్రబాబు పాలనలో పారదర్శకత లోపించింది అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగన్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నిడుతున్నారని, రాష్ట్రాన్ని మరో శ్రీలంక చేస్తున్నారని విమర్శించిన చంద్రబాబు నాయుడు, అధికారంలో కూర్చున్న తర్వాత ఆయన చేస్తున్న పని ఏమిటో చెప్పాలన్నారు. వచ్చేనెల రెండవ తేదీన అమరావతి పున శంకుస్థాపనకు ప్రధాని మోడీ వస్తున్నారన్నారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం విధులు అందిస్తుందని గతంలో మోడీ హామీ ఇచ్చారన్నారు. ఆ తర్వాత కాలంలో ప్రపంచ బ్యాంకు ద్వారా అప్పులు ఇప్పించి షూరిటీగా మేము ఉంటామని తెలిపారు అన్నారు. ఇప్పుడు తీరా రూ.31 వేల కోట్లను రాజధాని నిర్మాణానికి వరల్డ్ బ్యాంకు నుండి, హెడ్స్ నుండి, కె ఎఫ్ డబ్ల్యు నుండి చేస్తున్నారన్నారు. మరో రూ. 30 వేల కోట్లు అప్పులు తెచ్చేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ అప్పులన్నీ రాష్ట్ర ప్రజలపై భారం కాదా అని ప్రశ్నించారు. గోదావరి టు బరంచర్ల ప్రాజెక్టుకు మరో రూ. 80 కోట్లు అప్పులు తెచ్చేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారన్నారు. రాష్ట్రానికి తెస్తున్న అప్పులపై కూటమి ప్రభుత్వం వెంటనే శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీల ఏర్పాటు పేరుతో విశాఖపట్నంలో కేవలం ఒక్క రూపాయికి, 99 పైసలకు ఎకరం భూమి వంతున కట్టు పెట్టడంపై కూటమి ప్రభుత్వం పలు విమర్శలకు తావిచ్చింది అన్నారు. పాలనలో పారదర్శకత లోపించిందన్నారు. ఇరిగేషన్ రంగానికి అసలు ప్రాధాన్యత ఇవ్వటం లేదన్నారు. కొద్దిపాటి నిధులతో పూర్తయ్యే ప్రాజెక్టులను సైతం నిధులు కేటాయించక నిర్లక్ష్యానికి గురవుతున్నాయన్నారు. రానున్న రాష్ట్ర మహాసభలలో దేశంలో, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిలు, స్థితిగతులపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మహాసభల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర మహాసభలు తొలిసారిగా ఒంగోలులో నిర్వహిస్తున్న సందర్భంగా పార్టీ నాయకులే కాకుండా, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరు విజయవంతం కావాలని కోరుకోవడం ఆహ్వానించితగ్గ విషయం అన్నారు. సిపిఐ 100 సంవత్సరాల చరిత్రలో ఎన్నో అద్భుతమైన పోరాటాలకు శ్రీకారం చుట్టి ప్రజలకు అనేక చట్టాలను తీసుకువచ్చింది అన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం సిపిఐ పోరాటాల ఫలితమే అన్నారు. దేశంలో కార్మికులకు యూనియన్లను ఏర్పాటుచేసి ఎనిమిది గంటల పని విధానాన్ని తీసుకువచ్చింది సిపిఐ అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ ఐదు రోజులపాటు నిర్వహించే రాష్ట్ర మహాసభలలో ప్రతిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి దాదాపు వెయ్యి మంది కళాకారులతో, 100 గొంతుకులతో, 100 స్వరాలతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఓట్లు తెలిపారు. అలాగే ఈ రాష్ట్ర మహాసభలకు జాతీయ, రాష్ట్ర నాయకత్వం హాజరవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మారం ఆంజనేయులు, అఖిల భారత కిసాన్ సభ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్ వెంకయ్య, ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శరత్ బాబు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పీజే చంద్రశేఖర్, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, హమాలి ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కందుకూరి సుభాన్ నాయుడు, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే నాగేశ్వరరావు, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్రనాయక్, ఎస్ టి యు నాయకులు రఘునాథ్ రెడ్డి, బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పీకే రాజేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా లతో పాటుగా పలువురు పార్టీ 28 రాష్ట్ర మహాసభల నిర్వహణకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

రూ.3లక్షల విరాళం అందిస్తా

- సీనియర్ జర్నలిస్ట్ బేతాళ శ్రీనివాసరావు

చిన్నప్పటినుండి సీపీఐ చూపిన మార్గంలో నడిచి ప్రస్తుతం సమాజంలో గౌరవప్రదంగా జీవిస్తున్నానని సీనియర్ పాత్రికేయులు బేతాళ శ్రీనివాసరావు పేర్కొన్నారు. తమది ఆదర్శ వివాహమని అందుకు సిపిఐ ప్రేరణ అని తెలిపారు. తన ఇద్దరు పిల్లలు ప్రస్తుతం మంచి ఉద్యోగాలలో స్థిరపడ్డారని, అలాగే తన సతీమణి కూడా గజిజెడ్ స్థాయి ఉద్యోగిగా ఉన్నారని తెలిపారు. సిపిఐ రుణం తీర్చుకునే అవకాశం తనకు సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలు ఒంగోలులో నిర్వహించడం ద్వారా వచ్చిందని, అందులో భాగంగా తన కుటుంబంలోని ముగ్గురు ఉద్యోగుల నుండి ఒక నెల జీతం రూ.మూడు లక్షలు సిపిఐ రాష్ట్ర 28వ మహాసభల నిర్వహణకు అందిస్తున్నట్లు ప్రకటించారు. సీపీఐ ఒంగోలు నగర సమితి కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు వందన సమర్పణతో ముగిసింది.

రాష్ట్ర మహాసభల నిర్వహణ అధ్యక్షునిగా 'నల్లూరి'



సీపీఐ రాష్ట్ర సీనియర్ నాయకులు, ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) అధ్యక్షునిగా సీపీఐ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఏకగ్రీవంగా ఎన్నిక చేసింది. ఆహ్వాన సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర సమితి నాయకులు పీజే చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, ట్రెజరర్ గా సిపిఐ ఒంగోలు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లుతో ఆహ్వాన కమిటీ ఎన్నికయింది. అలాగే ప్యాట్రన్‌గా ఏపీయు డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐ వి సుబ్బారావు, మహా టీవీ అధినేత మారెళ్ళ వంశీకృష్ణ, ప్రముఖ సినీ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, ప్రముఖ నిర్మాత, నటులు మాదాల రవి, ప్రముఖ సినీ డైరెక్టర్ బాబ్జి, మద్దినేని రమేష్, గడ్డం కోటేశ్వరరావు, ఎన్ అంజయ్య, సిహెచ్ కోటేశ్వరరావు, రావుల వెంకయ్యతో పాటుగా పార్టీ జిల్లా కమిటీ, నియోజకవర్గ కమిటీ, మండల కమిటీ, ప్రజాసంఘాల నాయకులతో ఏకగ్రీవంగా ఏర్పాటయింది.

విద్యుత్ ప్రభల వద్ద అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

విశాలాంధ్ర-పీసీపల్లి : ప్రకాశం జిల్లాలో కనిగిరి నియోజకవర్గంలోని పీసీపల్లి మండలంలో వెంగళాపురం గ్రామ సమీపంలో ప్రముఖ ప్రసిద్ధిగాంచిన పాలేటి గంగమ్మ తల్లి తిరునాళ్లు మే 16న జరుగనున్న నేపథ్యంలో విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసే నిర్వాహకులు ప్రజల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేదని అవాంఛనీయ సంఘటనకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని ప్రభల వద్ద ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవలసిన బాధ్యత కమిటీ వారిదేనని కనిగిరి డిఎస్పి సాయి ఈశ్వర్ యశ్వంత్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఖాజావలి అన్నారు. ఆదివారం పాలేటి గంగమ్మ గుడి ప్రాంగణంలో విద్యుత్ ప్రభల ఏర్పాటుచేసే నిర్వాహకులకు పోలీసులు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ప్రబల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజలు స్టేజి వద్దకు రాకుండా మూడు వైపులా ఐరన్ బార్ కేటింగ్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు పోలీస్ శాఖ ఉత్తర్వుల ప్రకారం తిరునాళ్లకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌండ్ పొల్యూషన్ లేకుండా నిబంధనలకు అనుగుణంగా అనుసరించి సౌండ్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభల వద్ద ఏర్పాటు చేసే సాంస్కృతిక కార్యక్రమాలలో ఎలాంటి అసభ్యకరమైన డాన్సులు ఫ్లోర్ మూమెంట్స్ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రభల మీద ఏర్పాటు చేసే సమావేశాలలో ఎదుటి వ్యక్తులనుగాని పార్టీలనుగాని వర్గాలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు ఎట్టి పరిస్థితుల్లో చేయరాదన్నారు ఎవరైనా అలాంటి వ్యాఖ్యలు చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభల వద్ద బందోబస్తులో ఉన్న పోలీసు సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ కార్యక్రమాలను నిర్వహించుకోవాలన్నారు. తిరుణాలలో అన్నదాన సత్రాల వద్ద వివిధ వర్గాల వారు ఏర్పాటు చేసుకునే అన్నదానంలో ఎక్కువ కౌంటర్లను ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మైకులలో తెలియజేస్తూ నిర్వాహకులు వ్యవహరించాలన్నారు.

పోలీసు వారు సూచించిన ప్రదేశంలోనే వాహనాల పార్కింగ్ చేసుకోవాలని నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదు చేయడం జరుగుతుందని తెలియజేశారు డిఎస్పీ వెంట సిఐ ఖాజావలి పీసీపల్లి ఎస్సై జి కోటయ్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

అభాగ్యులకు మానవతా సంస్థ సాయం

విశాలాంధ్ర-పామూరు : అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి మానవతా సంస్థ ఆర్థికముగా సాయం చేస్తూ విస్తరిస్తున్నది. ఆదివారం పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ బేగం 7500 రూపాయలు. అలాగే గోపురపురం ఇటుక బట్టీల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన శ్రీరామ్ మనివర్ధన్, శ్రీరామ్ మనోహర్‌లకు వైద్య ఖర్చులు నిమిత్తం పదివేల రూపాయలు. గోపాలపురంలో అనారోగ్యంతో బాధ పడుతున్న పందిటి మాలకొండయ్యకు 5 వేల రూపాయలను అందజేశారు. కార్యక్రమంలో మానవ అధ్యక్షులు మేడబలిమి ముసలయ్య, పిఎండి రహిమాన్, ఎన్.బాబురావు, వి.వెంకటేశ్వరరెడ్డి, టి.రమేష్, కే నాగేశ్వరరావు, పి.తిరుపతి రెడ్డి, ఎం.తిరుపతిరెడ్డి, మితికల నారాయణ యాదవ్, బివిస్ రంగారెడ్డి, ఎస్ కృష్ణ, టి సత్యనారాయణ, వై వెంకట సుబ్బయ్య, కే రమణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు నిత్యవసర సరుకుల పంపిణీ

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : దోర్నాల మండలంలోని పనుకుమడుగు గూడెంలోని అడవి ప్రాంతాల్లో నివసిస్తున్న పేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణానికి చెందిన ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ నిర్వహించింది. ఈఎంసి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ ఎం అశోక్ కుమార్ ప్రతినిధిగా పాల్గొని, గ్రామంలోని పేదలకు నిత్యవసర వస్తువులను అందజేశారు. అడవిలో నివసిస్తున్న వలసకుల కుటుంబాలు అధిక సంఖ్యలో ఉండటంతో వారి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఈ సేవా కార్యక్రమం చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ కార్యనిర్వాహకుడు పి. ఎడ్వర్డ్ మాట్లాడుతూ సమాజంలో అవసరమైనవారికి తోడ్పాటు అందించడమే మా లక్ష్యం. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ఆకుపాటి వెంకటేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పామూరు : ఎంపీటీసీల సంఘం జిల్లా అధ్యక్షులు ఆకుపాటి వెంకటేష్ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వల్లూరమ్మ దేవస్థానంలో ఆకుపాటి కుటుంబ సభ్యులతో పాల పొంగళ్ళతో అమ్మవారికి నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలతో మొక్కులు తీర్చుకున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త కంది రవిశంకర్, సిఐడి డి.ఎస్.పి ధనుంజయుడు, ఒంగోలు మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీను, ఒంగోలు మాజీ ఏఎంసి చైర్మన్ ఘనశ్యామ్, ఫైర్ బ్రాండ్ గొర్రెపాటి శీనన్న, అక్షోభ్య డెవలపర్స్ బాలిశెట్టి నాగేశ్వరరావు, జనసేన పార్టీ కనిగిరి నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వరికూ టి.నాగరాజు ఒంగోలు జనసేన పార్టీకార్పొరేటర్ నగర అధ్యక్షులు మలగా రమేష్, పారిశ్రామికవేత్త గాజుల రాము, డాక్టర్ శ్రీధర్ బాబు, డాక్టర్ శ్రీనాథ్, ప్రజాశక్తి పశ్చిమ ఇన్చార్జి వివేక్, వల్లూరమ్మ దేవస్థానం ఈవో రమేష్, సూర్య బ్యూరో గొట్టిపాటి నాగేశ్వరరావు, ఆమంచి రాజేంద్ర, చిరంజీవి యువత అధ్యక్షులు అడుసుమల్లి వెంకటరావు, సీనియర్ నాయకులు కోల ప్రభాకర్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షులు కోనపురెడ్డి శివశంకర్, ఉపాస్ డైరెక్టర్స్ డాక్టర్ ఉమాపతి చౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ పి శ్రీనివాసరావు, డాక్టర్ ఏ శ్రీనివాసరావు, డాక్టర్ పవన్ కుమార్, సాయి శశిని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ డాక్టర్ కిరణ్మయి, ఆడిట్ అసోసియేషన్ సభ్యులు ఎం వెంకటేష్, ఇస్కమ్ టాక్స్ ఇన్స్పెక్టర్ సిహెచ్ రమణయ్య, ఆకుపాటి వెంకటేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

నారాయణస్వామికి పూజలు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : జిల్లాలోని ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం ఘనంగా పూజలు నిర్వహించారు. ముందుగా గోశాలలో గోపూజ నిర్వహించారు. దేవస్థానం ప్రధాన అర్చకులు మాంకాళి ప్రసాద్‌శర్మ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీగిరిరాజు నరసింహబాబు ఆధ్వర్యంలో నారాయణస్వామికి ప్రత్యేక పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు అరిటాకులో అన్నదానం నిర్వహించారు. నారాయణస్వామిని దర్శించుకునేందుకు ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. దేవస్థానంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా దేవస్థానం ఈఓ నరసింహబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

రోడ్డు ప్రమాదాలు నియంత్రణకు భద్రత నియమాలు పాటించాలి

ఎస్ఐ టి.కిషోర్ బాబు

విశాలాంధ్ర-పామూరు : రోడ్డు ప్రమాదాల నియంత్రణకు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా వాహనదారులు పాటించాలని ఎస్సై టి కిషోర్ బాబు అన్నారు. ఆదివారం పట్టణంలోని పలు ప్రాంతాలలో ద్విచక్ర వాహనాలను విస్తృతముగా తనిఖీలు చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ఉండాలని, లైసెన్స్ ఇన్సూరెన్స్ పత్రాలు ఉండాలన్నారు. మైనర్‌లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు పై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రణకు పోలీసులు చేపట్టే కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు.

మత్స్యకారులకు భృతి పెంపు హర్షణీయం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మత్స్యకారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశిష్ట సేవలు అందించి నందుకుగాను రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు ఆదివారం ఒక ప్రకటన ద్వారా ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఏటా రెండు నెలలు ముఖ్యంగా చేపల నిషేధ కాలములో మత్స్యకార కుటుంబాల జీవన నిమిత్తం ఇచ్చే జీవనభృతి ఎన్నికల హామీలో భాగంగాపదివేల రూపాయల నుండిఇరవై వేలు రూపాయలు వరకు పెంచి సీఎం చంద్రబాబు నాయుడు వారికి స్వయంగా పంపిణీ చేసినందుకు ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్ర వాదుల నిర్మూలనకు కేంద్రంతో రాష్ట్రం మద్దతు ఇస్తామని ప్రకటించడం ఎంతో హర్షణీయమన్నారు. జమ్మూ కాశ్మీర్ పరిసర ప్రాంతాలకు విచ్చేసిన భారతీయులను దారుణంగా హతమార్చడంపై స్వాములు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండల కేంద్రంలోని దోర్నాల గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు నిర్వహించబడునని గ్రంథ పాలకుడు డీవీ సుబ్బారెడ్డి ఆదివారం తెలిపారు. ఈ నెల 28 తారీకు నుండి జూన్ ఆరో తేదీ వరకు ఆరో తరగతి నుండి పదో తరగతి వరకు చదువు విద్యార్థులకు ఉదయం 8 నుండి 11 వరకు గ్రంథాలయంలో వివిధ అంశాలపై విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించబడని గ్రంథ పాలకుడు డి సుబ్బారెడ్డి తెలియచేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-పామూరు రూరల్ : రోడ్డు పక్కన ఉన్న డివైడర్ కు ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని భూమిరెడ్డిపల్లి గ్రామ సమీపాన ఆదివారం మధ్యాహ్నం జరిగింది. భూమిరెడ్డిపల్లి నుండి మేకల కాపరికు భోజనం తీసుకెళ్తుండగా ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్‌కు ఢీకొని గంధం రిపయల్ అనే వ్యక్తి తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. పామూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం గుంటూరు జిజి హెచ్ ఆసుపత్రికి పత్రికి తరలించారు.

పొగాకు బేరన్ అగ్నికి ఆహుతి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని వద్దిమడుగు గ్రామంలో అంకిరెడ్డి చెంచమ్మకు చెందిన పొగాకు బేరన్ను అదే గ్రామానికి చెందిన ఏరువ తిరుపతయ్య బేరన్ను లైసెన్సును లీజుకు తీసుకొని క్యూరింగ్ చేసుకుంటున్న సమయంలో ఆరు దశలో ఉన్న బార్నీలో అల్లినకర్ర జారి మొద్దుగొట్టంపై పడడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. గమనించిన పరిసరాల వారు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించారు. కానీ ఫలితం లేదు మార్కాపురం అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయగా అగ్నిమాపక యంత్రం వచ్చే లోపు బేర్న్‌లో ఉన్న 11 వందల అల్లిన కర్రలు, టైర్లు, గొట్టాలు రేకులు ఖాళీ బూడిద అయ్యాయని రైతు వాపోయాడు. అగ్ని ప్రమాదం గురించి పొగాకు బోర్డు అధికారులకు తెలియ పరచగా ఇన్సూరెన్స్ క్లీన్ చేయలేదని నష్టపరిహారం రాదన్నారు. ప్రభుత్వం వారైనా ఆదుకొని నష్టపరిహారం అందించాలని రైతు తిరుపతయ్య వేడుకుంటున్నారు.

మాజీ మంత్రి సురేష్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మాజీ మంత్రి కొండేపి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం సింగరాయకొండ జరిగాయి. సంతనూతలపాడు జడ్పీటిసి జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు దుంపా రమణమ్మ మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచి రెడ్డి దంపతులు మాజీ మంత్రి సురేష్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిండికేట్ రైతు సొసైటీ మాజీ అధ్యక్షులు దుంపా యల మందా రెడ్డి వైసీపీ రాష్ట్ర మేధావులు సంఘం సంయుక్త కార్యదర్శి మండవ కిరణ్ కుమార్ చీమకుర్తి పట్టణ వైసిపి అధ్యక్షులు కె.శేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు వసంతరావు రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కోటయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే బీఎన్

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలోని ఎనికపాడు గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ టిడిపి నాయకులు కోతి కోటేశ్వరరావు తండ్రి కోటయ్య దశదినపెద్దకర్మ కార్యక్రమం తన నివాసం వద్ద ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు శాసనసభ సభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ పాల్గొని కోటయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. తమ సంతాప ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి రంప తోటి అంకారావు ఎంపీపీ బుడంగుంట విజయ సర్పంచ్ తలారి వెంకట్రావు బిజెపి జిల్లా నాయకులు సంకే సుబ్బారావు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తాటి తోటి నరసింహారావు చీమకుర్తి కౌన్సిలర్ పాటిబండ్ల గంగయ్య ఎస్సీ సెల్ నాయకులు నూక తోటి ఈశ్వరరావు జి చేజర్లయ్య తలారి కోటయ్య ఎన్ కొండలరావు ఇస్తర్ల శ్రీనివాసరావు టి జాన్సన్ బుడంగుంట నాగేశ్వరరావు పాలపర్తి శ్రీనివాసరావు ఎన్. సుందర్ రావు అట్లూరి అశోక్ వి కోటేశ్వరరావు డి బాబురావు నాగరాజు ఏ సుబ్బారావు మార్పుడి శ్రీను రామాంజనేయులు సంధ్యాల శ్రీనివాసరావు మార్పుడి చిన్న జి ఆంజనేయులు దాసరి వెంకటేశ్వర్లు డి.ప్రకాశం బి అనిల్ పాలేటి లక్ష్మీనారాయణ తదితరు పాల్గొన్నారు.

ఎండకు అల్లాడుతున్న మూగజీవాలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలో విపరీతమైన వడగాల్పు ఈదురు గాలులకు ఎండ వేడిమికి మూగజీవాలు విలవిలాడుతున్నాయి. పొలాల్లో మేత కోసం తిరుగుతూ సరైన మేత లేక పోవడంతో, నీరు లేకపోవడంతో మూగజీవాలు బాధలు వర్ణాతీతం. ఆదివారం వడ గాలులు దెబ్బకు గొర్రెలు, మేకలు, గేదలు ఎండ వేడిమికి తట్టుకోలేక చెట్ల కిందకు చేరుతున్నాయి. ఎండలకు పొలాల్లో సరైన పచ్చి మేత లేకపోవడం, వాగులలో తాగేందుకు నీరు లేక అల్లాడిపోతున్నాయి. దీంతో ఎండ వేడిమికి బతుకు జీవుడా అంటూ చెట్ల కింద చేరి సేద తీరుతున్నాయి.

కార్మికులపై ప్రభుత్వ నిరంకుశ విధానాలను అడ్డుకుందాం

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు యాసిన్

విశాలాంధ్ర-పామూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం స్థానిక గుజ్జుల ఎలమందారెడ్డి భవన్‌లో ట్రాక్టర్స్ యజమానులు, మరియు డ్రైవర్లతో యూనియన్ ఏర్పాటుకు పాలపర్తి మస్తాన్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాసిన్ మాట్లాడుతూ ట్రాక్టర్స్ యజమానులు, డ్రైవర్స్ ఐక్యంగా నిలబడి తమ హక్కుల సాధన కోసం

ప్రభుత్వాలతో చేసే పోరాటాలకు ఏఐటీయూసీ అండగా నిలుస్తుందన్నారు.

నూతన కార్యవర్గం : గౌరవ అధ్యక్షులుగా పాలపర్తి మస్తాన్‌రావు, అధ్యక్షులుగా ఈర్ల రామయ్య, ఉపాధ్యక్షులుగా మురహరి మాధవ కుమార్, తడమడుపుల భాష, కార్యదర్శిగా కుంచె సురేష్, సహాయ కార్యదర్శులుగా కేతు తరుణ్, పిల్లి చెన్నయ్య, కోశాధికారిగా భీమవరపు రవికుమార్, కార్యవర్గ సభ్యులుగా తురక మాధవ, మన్నం రాజేంద్ర, దేవరాజు గట్టు లక్ష్మణ, కొలనీడు పాలకొండయ్యలు ఎన్నికయ్యారు.

కంబాలదిన్నె తెలుగు యువత అధ్యక్షుడిగా ఏలూరి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె తెలుగు యువత అధ్యక్షులుగా వ్యాపారవేత్త ఏలూరి మాధవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వర్లు, గ్రామ టిడిపి అధ్యక్షులు మన్నం రమణయ్య, టిడిపి గ్రామ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయుటకు తమ వంతు కృషి చేస్తానని తెలుగు యువత అధ్యక్షులుగా ఎన్నికైన మాధవరావు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తానన్నారు.

ఆదర్శ పాఠశాలలో ఎన్‌సీసీ విభాగం ఏర్పాటు

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండల కేంద్రమైన ముండ్లమూరులోని ఆదర్శ పాఠశాలలో నూతనంగా ఎన్ సీసీ విభాగాన్ని ఏర్పాటు చేశారు. ఎన్ సీసీ విభాగం కేర్ టేకర్ ఆఫీసర్‌గా గా సాదు వెంకటేశ్వరరెడ్డి 30 మంది విద్యార్థులకు యూనిఫామ్ ధరించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఎన్ సీసీ ఆరోగ్యంతో పాటు, క్రమశిక్షణ, దేశ సేవ చేయా లనే అలవాటు, దేశభక్తి భావాలు పెరుగుతాయని అన్నారు. ఉద్యోగాలలో ఎన్ సీసీ సర్టిఫికెట్ ఉంటే ప్రాధాన్యత ఇస్తారనివిద్యార్థులకు వివరించారు. వీరందరూ వచ్చే నెల మే 12వ తేదీ నుండి 21వ తేదీ వరకు ఒంగోలు ఎన్ సీసీ బెటాలియన్ ఆధ్వర్యంలో స్థానికంగా రాజీవ్ గాంధీ ట్రిబుల్ ఐటీ కళాశాలలో మ్యానువల్ ట్రైనింగు క్యాంపులో పాల్గొంటారని తెలిపారు.

జర్నలిస్టుల కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - కనిగిరి : పెహల్గావ్‌లో టూరిస్టులపై ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి డాక్టర్ సుగుణవతమ్మ హాస్పిటల్ సెంటర్ వరకు జర్నలిస్టులు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీని నిర్వహించారు. భారత్ మాతాకీ జై వందేమాతరం పాకిస్తాన్ డౌన్ డౌన్ అనే నినాదంతో ర్యాలీగా డాక్టర్ సుగుణవతమ్మ హాస్పిటల్ సెంటర్ వరకు వచ్చి అక్కడ మానవహారాన్ని నిర్వహించారు. అనంతరం జర్నలిస్టులు మాట్లాడుతూ ఉగ్రవాదుల దాడిలో మరణించిన ప్రతి భరతమాత ముద్దుబిడ్డకు జర్నలిస్టుల తరఫున కన్నీటి నివాళి అర్పిస్తున్నామన్నారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కి సరైన బుద్ధి చెప్పడానికి భారత ప్రభుత్వం సన్నద్ధమైందని ఈ దాడిలో అసువులు బాసిన ప్రతి అమరుడికి ఘనమైన నివాళి అర్పించడానికి భారత సైన్యం సన్నద్ధం కావాలని అన్నారు.

పెద్దమంతనాలలో మాజీ ఎమ్మెల్యే కొండారెడ్డి

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండలంలోని అటవీ ప్రాంతంలో పెద్ద మంతనాలమ్మ అమ్మవారికి మార్కాపురం మాజీ శాసనసభ్యుడు కెపి కొండారెడ్డి, మరియు దోర్నాల గంటా గురువారెడ్డిలు ఆదివారం పెద్ద మంతనాలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కయా కర్పూరం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఫ్రీ సీట్ల కోసం దరఖాస్తులకు ఆహ్వానం

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 12(1) సి ఆధారంగా ప్రైవేట్ పాఠశాలల్లో 1వ తరగతిలో 25శాతం ఫ్రీ సీట్ల కోసం దరఖాస్తులు 28వ తేదీ నుండి కోరుతున్నట్లు ఎంఇఓ పి.ఆంజనేయులు తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాల పిల్లలకు, బలహీన వర్గాల పిల్లలకు ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలలో ఒకటో తరగతిలో ప్రవేశాలలో 25శాతం విద్యార్థులు చేరేఅవకాశం వుంటుందనీ, అర్హత గలిగిన విద్యార్ధినీ విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలనీ 15- 5- 25వ తేదీ లోపుగా ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ సెక్షన్ ప్రకారం ప్రతికూల (ఎస్సీ, ఎస్టీ) వర్గాల పిల్లలు, ఆర్థికంగా వెనుకబడినవారు, ఇతర వెనుకబడిన వర్గాల వారు వార్షికాదాయం గ్రామీణంలో రూ. 1.20 లక్షలు, పట్టణాలలో రూ. 1.44 లక్షల లోపు ఆదాయం వున్నవారు అర్హులనీ, ధృవీకరణకు ఆధార్, బియ్యం కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ మొదలైనవి జత చేయాల్సివుందనీ తెలియచేశారు. ప్రతీ గ్రామంలో ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు ఈ విషయంపై అవగాహన పెంపొందించాలనీ తెలియచేశారు. సిఆర్ యంటీలు శ్రీ కోటేశ్వరరావు, మూర్తి, దుర్గారావు, ఎల్లయ్య, శ్రీనివాసులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథం అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : విద్యార్థులు విద్యతో పాటు సేవాదృక్పథం అలవర్చుకోవాలని యన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఇన్చార్జ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.శ్రీవిద్య అన్నారు. కదిరి బాబురావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు

తమ విద్యాభ్యాసంలో భాగంగా నిర్వహించిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కార్యక్రమం ఆదివారం ముగిసింది. శీలంవారి పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ముగింపు సమావేశంలో శ్రీవిద్య మాట్లాడుతూ వారం రోజుల పాటు విద్యార్థులు గ్రామంలో సేవా కార్యక్రమాల ద్వారా పరిశుభ్రం, బ్లీచింగ్, రైతులకు విత్తనాలు, పంటల సాగు, ఎరువుల వాడకం పై అవగాహన కార్యక్రమాల ద్వారా రైతులకు వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మునగల నారాయణ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేటి నుంచి వేసవి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - అద్దంకి : జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు స్థానిక శాఖ గ్రంథాలయంలో ఈనెల 28 నుంచి జూన్ 6 వరకు వేసవి శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ రికార్డ్ అసిస్టెంట్ వసుంధర దేవి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరవ తరగతి నుంచి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు శిక్షణ తరగతులకు హాజరై ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - అద్దంకి : చైత్ర అమావాస్య సందర్భంగా అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన కోవి శ్రీనివాసరావు ధర్మపత్ని సుజాత సౌజన్యంతో సోమవారం అద్దంకిలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప ప్రచార సమితి అధ్యక్షులు వాసు గురుస్వామి, ఉపాధ్యక్షులు తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర - అద్దంకి : ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇరువురు గాయపడిన సంఘటన కొరిశపాడు మండలం బొడ్డువారిపాలెం వద్ద ఆదివారం సాయంత్రం జరిగింది. నేపాల్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై అద్దంకి వస్తుండగా బైక్ అదుపుతప్పి కింద పడి గాయాల పాలైనట్లు 108 సిబ్బంది తెలిపారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం అద్దంకి ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు.

గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'

విశాలాంధ్ర - అద్దంకి : సంతమాగులూరు మండల కేంద్రంలో ఉన్న శాఖా గ్రంథాలయం నందు ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని గ్రంథపాలకులు, విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులకు గ్రంథాలయ విశిష్టతను వివరించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయంలో ఉన్న పలు రకాల పుస్తకాల గురించి వారికి వివరించారు. పదిమంది విద్యార్థినీ విద్యార్థులు చదవడం మాకిష్టం కార్యక్రమంలో పాల్గొన్నట్టు గ్రంథ పాలకులు తెలిపారు.

వస్తుమార్పిడి విజయవంతం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల రోటరీ కమ్యూనిటీ హాలులో గీతా యంగ్ సైంటిస్ట్, రోటరీ క్లబ్ ఆఫ్ చీరాలల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వస్తు మార్పిడి కార్యక్రమం విజయవంతం అయ్యింది. 130 మంది నుండి 1800 కిలోల పాత పుస్తకాలు, న్యూస్ పేపర్లు, ప్లాస్టిక్ వస్తువులు సేకరించారు. అందుకు సమానముగా విద్యార్థులకు ఉపయోగపడే రూ.21000 వేలు విలువ చేసే నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, స్కేళ్లు, జామెంటరీ బాక్స్ లు పంపిణీ చేశారు. 50 కిలోల పాత పుస్తకాలు తెచ్చిన వారికి, ప్రత్యేక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వలివేటి మురళీకృష్ణ, సిహెచ్ బాల వెంకటేశ్వరరావు, పోలుదాసు రామకృష్ణ, గీతా సంస్థ కిరణ్, పద్మ, సుధ, సవీన, రీఫాత్, బాజీ, గుర్రం రాఘవరావు, జాలాది కృష్ణ, డా బాబూరావు, చీరాల కృష్ణమూర్తి, చారగుళ్ళ గురుప్రసాద్, జివై ప్రసాద్, డివి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

చెరువు అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - యద్దనపూడి : బాలవికాస సాంఘిక సేవ సంస్థ ఆధ్వర్యంలో ఫిలిప్ మొర్రీస్ ఇంటర్నేషనల్, జిపిఐఎల్ సహకారంతో అనంతవరంలో చెరువు పూడిక తీసివేత పనులను గ్రామ నాయకులు గుదే తారకరామారావు, కొరటాల వంశీకృష్ణ, ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎఫర్ట్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జివి మోహన్‌రావు, జిపిఐఎల్ మేనేజర్ ఉమామహేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో రైతులు విచ్చల విడిగా రసాయనిక ఎరువులు వాడటంతో భూసారం దెబ్బతిని రైతులు ఆశించిన స్థాయిలో దిగుబడులు రావటం లేదని, రైతులు ఈ పూడిక మట్టిని తమ పంట పొలాల్లో వేయటం చాల లాభాలు ఉన్నాయన్నారు. పూడిక మట్టి తీయటం వల్ల చెరువు లోతు పెరుగుతుంది దీని వల్ల నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందని, దానితో పాటు భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. ఈ పూడిక మట్టిని పంట పొలాల్లో వేసుకోవటం వల్ల పంటకు కావలసిన పోషకాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. భూమిలో తేమ శాతం పెరుగుతుందని,భూసారం పంట దిగుబడి పెరుగుతాయన్నారు. రైతుకు పెట్టుబడి భారం కూడా తగ్గుతుందన్నారు. ఒకసారి పూడిక మట్టిని పొలంలో వేసినట్లయితే దాని ప్రతిఫలం నాలుగు సంవత్సరాల పాటు ఉంటుందన్నారు. బాల వికాస సంస్థ రైతులకు ఉచితంగా ప్రొక్లెయిన్‌తో పూడిక మట్టిని తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బాల వికాస ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ బుర్ర విక్రమ్, పి .రాజు కుమార్ రైతులు గుద్ద తారకరామారావు, కొరిటాల వంశీకృష్ణ, రావి శ్రీనివాసరావు, నిమ్మల సాంబశివరావు, పోపూరి సాంబశివరావు, పోపూరి హనుమంతరావు, వెంకట్రావు, వెంకటేశ్వర్లు , పెరవల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - మార్టూరు : ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సారధ్యంలో నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంప్ కార్యాలయంలో నోవా అగ్రి గ్రూప్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు క్యాంపు కార్యాలయ ప్రతినిధులు భారీ ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక షామియానాలు, మహిళలకు పురుషులకు వేరువేరుగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి మంచినీటి సౌకర్యం భోజన సదుపాయం కల్పించారు. ఉదయం ఏడు గంటల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున బారులు తీరారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి వెయ్యి మంది హాజరు కాగా బీపీ షుగర్ రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం పురుషులకు మహిళలకు వేరువేరుగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 325 మందిని కంటి ఆపరేషన్లకు వైద్యులు రిఫర్ చేశారు. తొలుత స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పలువురు వ్యక్తులు మాట్లాడారు. నియోజకవర్గంలో ఏ ఒక్కరు కంటి సమస్యతో బాధపడకూడదని లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి ప్రతి నెల ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. లక్ష మందికి ఉచిత కంటి వైద్య శిబిరాలు లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ, మా ర్టూరు మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, టీడీపీ సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబు, మైనారిటీ సెల్ రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి షేక్ అబ్దుల్ రజాక్, తెలుగు యువత పర్చూరు నియోజకవర్గ అధ్యక్షుడు ఫరూక్, తెలుగుదేశం పార్టీ నాయకులు శివ నాగేశ్వరరావు శివ, ఉప సర్పంచ్ సాదినేని రంగారావు, కొత్తపల్లి మధు, కోటా కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఉగ్రవాదులు నశించాలి

వైసీపీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షురాలు నసీరున్నీసా

విశాలాంధ్ర - రేపల్లె : కుటుంబాలతో కలిసి ఆహ్లాద కరమైన వాతావరణంలో విహరించటానికి వెళ్లిన కుటుంబాలను ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపి అన్యాయంగా ప్రాణా లు తీశారని బాపట్ల జిల్లా వైయస్ఆర్‌సీపీ మైనార్టీ సెల్ అధ్యక్షురాలు నసీరున్నీసా ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించి ఈ దాడిలో అమరులైన వారికి శాంతి చేకూరాలని ప్రార్థులు చేస్తూ మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ, శాంతికి విఘాతం కలిగించే విధంగా జరిగిన ఉగ్రవాద చర్యలకు నిరసన వ్యక్తం చేశారు. పహల్గాంలో జరిగిన ఈ అమానవీయ దాడి ప్రతి భారతీయ హృదయాన్ని కదిలించింద న్నారు. అమరుల త్యాగాలు వృథా కావు ఉగ్రవాదాన్ని తుడిచిపెట్టేందుకు దేశప్రజలంతా ఐక్యంగా ఉండాలని తెలిపారు.దేశ భద్రత కోసం ప్రాణాలర్పించిన వారిని స్మరించుకున్నారు. ఉగ్రవాదాన్ని తిప్పికొడదాం.. ఉగ్రవాదం నశించాలి.. జై భారత్ అనే నినాదాలతో భావోద్వేగంతో పహల్గాం దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి మౌనం పాటించి సంతాపం తెలిపారు.

నేటి నుంచి వేసవి శిక్షణ శిబిరాలు

విశాలాంధ్ర - కర్లపాలెం : కర్లపాలెం శాఖ గ్రంథాలయంలో ఈనెల 28వ తేదీ నుంచి జూన్ 6 తేదీ వరకు వేసవి శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని గ్రంథాలయాధికారిని టీవీ రమణమ్మ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాల బాలికలకు పుస్తక సమీక్ష స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్ పెయింటింగ్ డ్యాన్స్ వివిధ కార్యక్రమాలు జరుగుతాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

నేడు టీడీపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

విశాలాంధ్ర - వేమూరు : నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం 28వ తేదీ సోమవారం సాయంత్రం నాలుగు గంటలకు వేమూరులోని లక్ష్మీగణపతి కళ్యాణ మండపంలో జరుగుతుందని వేమూరు మండల పార్టీ అధ్యక్షులు దండే వెంకట సుబ్బారావు తెలిపారు. ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ , ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు హాజరవుతారని ఈ సమావేశానికి నాయకులు కార్యకర్తలు తప్పక హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.

దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : శారీరిక దివ్యాంగ ఉద్యోగుల ఆత్మీయ సమావేశం బాపట్ల పట్టణంలోని ఎన్జీవో హోంలో బాపట్ల జిల్లా అధ్యక్షులు ఏ. శివాజీ గణేషన్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు డి.ఎల్లయ్య, ప్రకాశం జిల్లా అధ్యక్షులు కే కోటేశ్వరరావులు హాజరైయ్యారు. అనంతరం జిల్లాలో పని చేస్తున్న వివిధ శాఖలలో ఉన్న ఉద్యోగస్తులు వారి సమస్యలను రాష్ట్ర అధ్యక్షులకు తెలిపారు. ప్రస్తుతం అమల్లో ఉన్న సిపిఎస్ విధానాన్ని దివ్యాంగులకు మినహాయించాలని అలాగే ఎలాంటి షరతులు లేకుండా ఏడు సాధారణ సెలవులను దివ్యాంగు ఉద్యోగులకు వర్తింపు చేయాలన్నారు. దివ్యాంగులకు ముఖ హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ సమ స్యలన్నింటిని కూడా ప్రభు త్వంతో సంప్రదించి దివ్యాంగులకు మేలు చేయాలని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, రాష్ట్ర ట్రెజరర్ శివ, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసరావు, సీహెచ్ శ్రీనివాస్ రావు, మురళి కృష్ణమోహన్, జిలానీలు పాల్గొన్నారు.

మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు

విశాలాంధ్ర-తాడేపల్లి: రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెలుగులు నింపారని టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ వేట నిషేధ కాలంలో జీవనాధారం కోల్పోతున్న జాలర్ల కుటుంబాలకు ప్రభుత్వం రూ.20వేల చొప్పున సాయం చేయనుందని అన్నారు. రాష్ట్రంలోని 1,29,178 మంది మత్స్యకార కుటుంబాలకు రూ.259 కోట్లను అందించనుందని తెలిపారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వంతో మంగళగిరిలో దాదాపు 26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు.

ఉచిత మజ్జిగ పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వేసవి తాపానికి ప్రజలు బాధపడుతున్న నేపథ్యంలో రవి హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక మాయాబజార్ వద్ద గల ఈస్ట్ పారిస్ చర్చి పక్కన చేపట్టారు. ఈ సందర్భంగా రవి హెల్పింగ్ హ్యాండ్స్ ఛైర్మన్ డాక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ సమాజంలో మంచి మార్పు కు బాటలు వేయాలనే ధ్యేయంతో ఈ కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ప్రతి వేసవిలో ఇలాగే కొనసాగించాలనే సంకల్పంతో ట్రస్ట్ ముందుకు సాగుతోందన్నారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో సామాజిక బాధ్యతను పెంపొందించడమే కాక, మానవీయ విలువల పరిరక్షణకు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు.

మండలాలకు పాఠ్యపుస్తకాలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : వచ్చే విద్యా సంవత్సరానికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను జిల్లా కేంద్రం నుంచి మండలాలకు చేర్చే కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖాధికారి సీవీ రేణుక జెండా ఊపి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పాఠశాలలు పునఃప్రారంభించే నాటికి పాఠ్యపుస్తకాలు విద్యార్థులందరికీ అందుబాటులో ఉండే విధంగా కార్యాచరణ రూపొందించారని అందులో భాగంగా జిల్లా కేంద్రం నుంచి మండలాలకు పాఠ్యపుస్తకాల పంపిణీ ప్రారంభించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పాఠ్యపుస్తకాల మేనేజర్ వజ్రబాబు, గుంటూరు మండల విద్యాశాఖాధికారి అబ్దుల్ ఖుద్దూస్, ఉర్దూ డీఐ ఎండీ ఖాసిం, జిల్లా పాఠ్యపుస్తకాల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్సీపై అభ్యంతరాలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ప్రభుత్వం ప్రకటించిన డీఎస్సీలో అభ్యర్థులు తెలుపుతున్న వయోపరిమితి పెంపు, పరీక్షకు 90 రోజుల సమయం కావాలని, ఒకే జిల్లాకు ఒకే పేపర్ వంటి అభ్యంతరాలను పరిష్కరించాలని డి.వై.ఎఫ్.ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న కోరారు. ఆదివారం స్థానిక డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో రామన్న మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ డీఎస్సీ గురించి ఎప్పుడు అడిగినా ఎటువంటి వివాదాలకు తావులేకుండా నోటిఫికేషన్ ఇస్తామని చెబుతూ వచ్చారు. అచరణలో లక్షలాది మంది అభ్యర్థులను డీఎస్సీ పరీక్షకు దూరం చేసే విధానాలను రూపొందించారు. ఎప్పుడు లేని మార్క్స్ పర్సంటేజ్‌ని తీసుకువచ్చారు. ఇప్పటి వరకు అభ్యర్థులు చెబుతున్న అభ్యంతరాలపై మాట్లాడకపోవడం చూస్తే డీఎస్సీ నోటిఫికేషన్‌పై వారి చిత్తశుద్ధి అర్థమవుతున్నది. ఇప్పటికైనా మంత్రి స్పందించి వారి అభ్యంతరాలను పరిష్కరించాలని కోరారు. కృష్ణకాంత్, భార్గవ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులకు తరలివెళ్లిన

ఏఐఎస్ఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కడప యోగి వేమన విశ్వవిద్యాలయంలో ఈ నెల 26, 27, 28 తేదీలలో జరుగుతున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులలో పాల్గొనేందుకు గుంటూరు జిల్లా ఏఐఎస్ఎఫ్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా కార్యదర్శి యశ్వంత్ రఘువీర్ మాట్లాడుతూ ఈ విద్యా, వైజ్ఞానిక, రాజకీయ శిక్షణ తరగతులలో విద్యార్థులు రాజకీయంగా, సైద్ధాంతికంగా ఎదగడానికి రాష్ట్రంలో పేరుగాంచిన ప్రొఫెసర్ల చేత శిక్షణ తరగతులు బోధిస్తారని తెలిపారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం చర్చించి భవిష్యత్తు కార్యాచరణకు శ్రీకారం చుడతామని తెలియజేశారు. విద్యారంగంలో ఉన్న సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ రూపకల్పన చేస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విద్యార్థులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ విద్యార్థులకు హామీలు ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా గాలికి వదిలేసారని మండిపడ్డారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీఓ 77 రద్దు, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, ప్రతి విద్యార్థికి తల్లికి వందనం హామీలు అమలు చేయకుండా నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం విద్యారంగంలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడిచిన పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.3580 కోట్లు విడుదల చేయలేదని మండిపడ్డారు. ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణకు శ్రీకారం: జిల్లా కార్యదర్శి యశ్వంత్

పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షునిగా గాజుల చెన్నయ్య

విశాలాంధ్ర- మాచర్ల : స్థానిక సీపీఐ కొమెరా వీరాస్వామి భవన్‌లో ఆదివారం జరిగిన పట్టణ తాపీ వర్కర్స్ యూనియన్ ఎన్నికల్లో గాజుల చెన్నయ్య సమీప ప్రత్యర్థి ఎస్ఎండి భాషపై 28 ఓట్ల మెజారిటీతో విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారులు విష్ణు మునకల అప్పారావు, పగడాల సుధాకర్, మిద్దెపోగు బాబురావు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొత్తం 157 ఓట్లకు గాను 139 ఓట్లు పోలైనట్టు తెలిపారు. ప్రతి 2ఏళ్లకు ఎన్నిక జరుగుతుందన్నారు. ఇప్పటికి వరుసగా 7 సార్లు గాజుల చెన్నయ్య గెలుపొందినట్టు వారు పేర్కొన్నారు. చెన్నయ్యను సిపిఐ ఏరియా కార్యదర్శి మేకపోతుల శ్రీనివాసరెడ్డి ఘనంగా అభినందించారు. అనంతరం గాజుల చెన్నయ్య మాట్లాడుతూ కార్మికులకు నిరంతరం అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్మికులకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలతో పాటు, తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కొన్ని ప్రత్యేక పథకాలను కార్మికుల సంక్షేమం కోసం యూనియన్ నుండి అందజేస్తానన్నారు. తన విజయానికి సహకరించిన కార్మికులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన్ను పూలమాలలతో ఘనంగా అభినందించారు. కార్యక్రమంలో బత్తుల వెంకటేశ్వర్లు, బత్తిన వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటస్వామి, యు.పుల్లారావు, ఓర్స్ విజయ్ కుమార్, ఉప్పుతోళ్ల అంజి, ఉప్పుతోళ్ల దుర్గారావు, మహంకాళి కొండలు, కొమెరా పెద శ్రీను, షేక్ మౌలాలి, మణికంఠ, నాగరాజు, షేక్ ముస్తఫా, సంచుల శ్రీను, ఎం.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తాడేపల్లి : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా మే 20న సార్వత్రిక సమ్మెను తాడేపల్లిలో జయప్రదం చేయాలని అఖిలపక్ష ట్రేడ్ యూనియన్లు నిర్ణయించాయి. ఆదివారం కేసీ వర్స్ యూనియన్ కార్యాలయంలో సీఐటీయూ నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు టి.వెంకటయ్య, సీఐటీయూ వేముల దుర్గారావు, ఏఐఎఫ్టియు(న్యూ) ఆదినారాయణ, ఐఎన్‌టీయూసీ దర్శనపు సామేలు, ఐఎఫ్టియు ఎం.చెన్నయ్య, వైఎస్సార్‌టీయూ ఆర్.శ్రీనివాసరాజు, ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ పాల్గొని మాట్లాడారు. వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని విమర్శించారు. అందులో భాగంగానే వినాశకరమైన నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకువచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయడంతో పాటు ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని సమావేశం డిమాండ్ చేసింది. ఎనిమిది గంటల పని విధానం అమలు జరపాలని కోరింది. కాంట్రాక్ట్ కార్మికులందరికీ కనీస వేతనం రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జాతీయ సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. తాడేపల్లి పట్టణంలో మే మూడో తేదీ అందరూ కంపెనీ మేనేజర్లకు సమ్మె నోటీసు అందజేయాలని, 9వ తేదీ సదస్సు నిర్వహించాలని, 20వ తేదీ పట్టణంలో పెద్దఎత్తున కార్మిక ప్రదర్శన నిర్వహించాలని తీర్మానించారు.

రేపటి నుంచి యథావిధిగా ఏఎన్‌యూ పీజీ పరీక్షలు



విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నిర్వహించే పీజీ నాలుగవ సెమిస్టర్ పరీక్షలు యథావిధిగా ఈ నెల 29వ తేదీ నుంచి జరుగుతాయని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాద్ ఆదివారం స్పష్టంచేశారు. పరీక్షల నిర్వహణ తేదీలలో ఎలాంటి మార్పు లేదనీ ఎట్టి పరిస్థితులలోనూ ఈ నెల 29 నుంచే ఏఎన్‌యూ పీజీ 4వ సెమిస్టర్ పరీక్షలు జరుగుతాయని ఆయన పేర్కొన్నారు. 29వ తేదీన జరగబోతున్న పరీక్షలకు విద్యార్థులు సంసిద్ధం కావాలని ఆయన సూచించారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కావలసిన అన్ని సదుపాయాలను సమకూర్చామని తెలిపారు. విద్యార్థులు అనువైన వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి అసౌకర్యం కలిగినా వెంటనే వర్సిటీ అధికారులకు తెలియజేయాలని విద్యార్థులకు సూచించారు. అయితే, ఇటీవల సామాజిక మాధ్యమాలలో, పలు సోషల్ మీడియా వేదికలపై పరీక్షలు 2025 జూన్ 10 నుంచి ప్రారంభమవుతాయి అనే తప్పుడు ప్రకటన ప్రచారంలోకి వచ్చిందని, అలాంటి అసత్య సర్క్యులర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షల నిర్వహణపై తప్పుడు సమాచారం అందిస్తున్న వారిపై వర్సిటీ కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి నామినేషన్



విశాలాంధ్ర-గుంటూరు సిటీ: నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా కోవెలమూడి రవీంద్ర(నాని) నామినేషన్ దాఖలు చేశారు. ఆదివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ భార్గవతేజకు నామినేషన్ పత్రాలు అందించారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఆశీస్సులతో నామినేషన్ దాఖలు చేశానన్నారు. గత ఐదు సంవత్సరాలుగా నగర అభివృద్ధి కుంటుపడిందన్నారు. కార్పొరేటర్లు అందరూ సహకరించి తనను గెలిపించాలని కోరారు. గుంటూరు నగర అభివృద్ధి కూటమి ద్వారానే సాధ్యపడుతుందని, గుంటూరును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని హామీనిచ్చారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఈ నెల 28వ తేదీన జరగబోయే మేయర్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా కోవెలమూడి నానిని అధిష్టానం నిర్ణయించింది. మేయర్ ఎన్నిక లాంఛనప్రాయమేనని, నానీ మేయర్ పీఠం అధిరోహిస్తారని చెప్పారు. కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, టీడీపీ నాయకులు డేగల ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

అటవీశాఖ అధికారుల తనిఖీలు

విశాలాంధ్ర-నరసరావుపేట: పల్నాడు జిల్లా అటవీశాఖ జి.కృష్ణప్రియ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న వినుకొండ, మాచర్ల, పిడుగురాళ్ల, నరసరావుపేట రేంజ్‌లలో అక్రమ వైల్డ్ లైఫ్ ట్రేడింగ్ పై ఆదివారం తెల్లవారుజామున రెండు గంటల నుండి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రతి వాహనంను తనిఖీ చేశారు. జిల్లా వ్యాప్తంగా వినుకొండ, బొల్లాపల్లి, కారెంపూడి, దుర్గి, మాచెర్ల, పాపాయపాలెం, దాచెపల్లి, పిడుగురాళ్ల, బెల్లంకొండ, పాపాయపాలెం, నకిరికల్లు, అచ్చంపేట, పలు ప్రాంతాలలో నాకాబంది నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్లు పిడుగురాళ్ల కు చెందిన కే. విజయ్ కుమారి , వినుకొండకు చెందిన మాధవరావు,నరసరావు పేటకు చెందిన డి.వెంకటరమణ, మాచర్లకు చెందిన విజయలక్ష్మి పాల్గొన్నారు.

అమృతరావుకు ఘన నివాళి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తాడికొండ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, విశాఖ ఉక్కు ఉద్యమ నేత కీర్తి శేషులు టి.అమృతరావు 35వ వర్ధంతి సందర్భంగా స్థానిక పీఎస్‌నగర్ నందు గల అమృతరావు విగ్రహానికి జాతీయ బిసి బహుజన ఫ్రంట్ తాటికొండ నరసింహారావు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బహుజన మహాసభ కేంద్ర కార్యదర్శి జిఆర్ భగత్ సింగ్ మాట్లాడుతూ 1966లో ప్రాంభమైన విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమం తీవ్ర రూపం దాల్చి 32 మంది యువత ప్రాణ త్యాగంతో విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సాధించారని పేర్కొన్నారు. తాటికొండ నరసింహారావు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు ఉద్యమానికి ప్రధాన ఉద్యమ నేత స్వర్గీయ తమనంపల్లి అమృతరావు చేసిన త్యాగాల ఫలితంగా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పన జరిగిందని విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనతో భారతదేశానికి ఆర్థిక వనరులు సమకూరాయని తెలిపారు. అమృతరావు ఆశయాలని కొనసాగించాలని, విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయకుండా కాపాడుకోవాలని అమృత రావు విగ్రహం వద్ద నినాదాలు చేశారు. ఘంటా ప్రభుదాసు, జయసుధ, దేవిడ్ విలియమ్స్, జూపూడి శ్రీనివాసరావు, నల్లపు నీలాంబరం, విప్పర్ల ముత్తయ్య, ఎన్ కమల కుమారి పాల్గొన్నారు.

వైభవంగా పుట్టలమ్మ తిరునాళ్ల మహోత్సవం

విశాలాంధ్ర - కర్లపాలెం : యాజలి గ్రామ దేవత శ్రీ పుట్టలమ్మ అమ్మ వారి తిరునాళ్ళ మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగిందిజ. గ్రామంలో అమ్మవారిని ఊరేగించారు. గ్రామస్తులు కుటుంబ సమేతంగా అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నాదేండ్ల భానుప్రసాద్ తిరునాళ్ల సందర్భంగా గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. భక్తులు వచ్చేందుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు గుండ్రెడ్డి శివ కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. జనసేన నాయకులు గాదె వెంకటేశ్వరరావు పూజల్లో పాల్గొన్నారు, నామన శ్రీమన్నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు, ఇక్కుర్తి చక్రపాణి కమిటీ సభ్యులు,జనసేన నాయకులు సాదరంగా ఆహ్వానించి దుశ్శాలువతో సన్మానించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా లీగల్ సెల్ మరియు బాపట్ల ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యురాలు జిడుగు విజయమాధురి, ఊస మాధవి, అకిశెట్టి నాగమల్లేశ్వరి, ఊస ప్రసాద్, జిడుగు రాజేష్, గండూరి మోహన్, సిగిరిశెట్టి సంజయ్ నాయుడు, గ్రామస్థులు, జనసేన నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - కొల్లూరు : గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరం ను నిర్వహిస్తున్నట్లు కొల్లూరు గ్రంథాలయ అధికారి వై రాంబాబు ఆదివారం తెలిపారు. ఈనెల 28 నుండి జూన్ 6వ తేదీ వరకు గ్రంథాలయంలో జరిగే విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు కథలు వినుట, పుస్తకాలు చదవటం, పుస్తక సమీక్ష, చిత్రలేఖనం తదితర సృజనాత్మక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ విజ్ఞాన శిబిరాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

బేస్తవారిపేటలో శాంతియుత ర్యాలీ

విశాలాంధ్ర - బేస్తవారిపేట : ఈ నెల 22న జమ్ము కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ లో పర్యాటకులపై పాకిస్థాన్ ముష్కరులు దాడి చేసి 28మంది మరణానికి కారకులైన సందర్భంగా ఉగ్రదాడికి నిరసనగా బేస్తవారిపేట పట్టణంలో మండల ప్రజలు ఆదివారం శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ డౌన్ డౌన్, భారతీయుల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ, మృత చెందిన వారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు చిలకల కేశవరెడ్డి, నాగమల్లి వరప్రసాదరావు, మెడికల్ షాప్ పవన్ కుమార్, చిరంజీవి, ఎన్ పీ వెంకటేశ్వర్లు, శివ శంకర్, ఎం హరిబాబుల్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

మధుమేహ వైద్య శిబిరం

విశాలాంధ్ర-తెనాలి : డి3 శారద సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆది వారం బుర్రిపాలెం రోడ్డులోని డాక్టర్ యస్ బిల్డింగ్ నందు షుగర్ వ్యాధి వైద్యశిబిరం నిర్వహిస్తారని డా॥ డి.శారద తెలిపారు. సుమారు 200 మంది రోగులు వివిధ ప్రాంతాల నుండి వచ్చారని చెప్పారు. షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులు అందించారన్నారు.

ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కృష్ణ ఎన్నిక

విశాలాంధ్ర-ఒంగోలు: ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లా ఎన్నికలు ప్రకాశం జిల్లా ఫైనాన్సియల్ కాంప్లెక్స్ ఒంగోలులో ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికలకు నెల్లూరు జిల్లా ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు పి. కిరణ్ కుమార్ వ్యవహరించారు. ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినది. ఈ ఎన్నికలలో జిల్లా అధ్యక్షులుగా మార్కాపురం సబ్ ట్రెజరీ అధికారి యన్‌వి కృష్ణ , కార్యదర్శి గా ఒంగోలు జిల్లా ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న పి అంక బాబు, సహాధ్యక్షులుగా గిద్దలూరు సబ్ ట్రెజరీ అధికారి పివి యల్ యన్ వరకుమార్ మహిళా ఉపాధ్యక్షురాలు గా జిల్లా ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కె లావణ్య ఉపాధ్యక్షులుగా జిల్లా ట్రెజరీ లో సబ్ ట్రెజరీ ఆఫీసర్‌గా పని చేస్తున్న బి అక్కేశ్వరరావు, పొదిలి సబ్ ట్రెజరీ లో సీనియర్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న యస్ కె కరిముల్లా మరియు కె వెంకటేశ్వర్లు మహిళా సంయుక్త కార్యదర్శులుగా జిల్లా ట్రెజరీ లో జూనియర్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న పి. హేమలత మిగతా సంయుక్త కార్యదర్శులు గా కనిగిరి సబ్ ట్రెజరీలో జూనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కె ప్రసాద్ చంద్ర ఎర్రగొండపాలెంలో జూని యర్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న డి అనిల్, కోశాధికారిగా జిల్లా ట్రెజరీ లో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న కె.రామకృష్ణ మరియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గా కందుకూరు సబ్ ట్రెజరీలో సీనియర్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న సి హెచ్ ఫణీంద్ర మరియు జిల్లా ట్రెజరీ లో ఆఫీసు సభార్డినేట్ గా పనచేస్తున్న ఐ కిషోర్ బాబు తదితరులు ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ ఎన్నికల కు ఉప ఎన్నికల అధికారిగా సి హెచ్ విజయ కృష్ణ పరిశీలకులు గా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.రమణా రెడ్డి హాజ రవ్వగా . రాష్ట్ర నాయకులు పాముల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆంధ్ర ప్రదేశ్ ట్రెజరీ సర్వీసెస్ అసోసియేషన్ ప్రకాశం జిల్లాకు నూతనంగా జరిగిన ఎన్నికల్లో ఎన్నిక కాబడిన నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఏపి యన్‌జిజిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్ బాబు , కార్యదర్శి ఆర్ సిహెచ్ కృష్ణా రెడ్డి ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు గా ఎన్నిక కాబడిన యన్ వి కృష్ణ మరియు కార్యదర్శి పి అంకబాబు లను కార్యవర్గ సభ్యులను అభినంద నలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రెజరీ ఉద్యోగులకు ఏపి యన్‌జిజిఓ అసోసియేషన్ ప్రకా శం జిల్లా ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

మత్స్యకారులకు మహర్దశ: వల్లభనేని

విశాలాంధ్ర-తాడేపల్లి : కూటమి ప్రభుత్వ అధికారంలోకి రావడంతో మత్స్యకారులకు మహర్దశ వచ్చిందని టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్ల భనేని వెంకట్రావు అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో మత్స్యకార నాయకులతో కలిసి విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే సీఎం చంద్రబాబు నాయుడు మత్స్యకారుల జీవితాలలో వెలుగులు నింపారని అన్నారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఇచ్చే రూ.10 వేల భరోసాను రూ.20 వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కిందని అన్నారు. సుమారు లక్ష ముప్పై వేల మత్స్యకార కుటుంబాలకు న్యాయం చేశారని అన్నారు. మత్స్యకారులు పడే బాధను కష్టాలను గుర్తించి ఆర్థిక సహా యం అందించటం పట్ల మత్స్యకారులు ఆనందంగా ఉన్నారని అన్నారు.

మత్స్యకారులు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటారని అన్నారు. మంగళ గిరి నియోజకవర్గంలో సుమారు 40 ఏళ్ళుగా నివాసం ఉంటున్న పేద ప్రజలకు ఎప్పుడూ జరగని విధంగా ఐటీ అండ్ ఎలక్ట్రా నిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మొదటి విడతలో 3 వేల ఇళ్ల పట్టాలు దుస్తులు పెట్టి ఇచ్చారని అన్నారు. ఒక్క తాడేపల్లిలోనే 1300 ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిం దని అన్నారు. టీడీపీ, మత్స్యకారుల నాయకులు ఒలేటి రాము, సైకం నీలిమాదేవి, కొక్కిలిగడ్డ ప్రభావతి, కొక్కిలిగడ్డ సుబ్బారావు, లంకె సూర్యం, సైకం సాంబయ్య, నాగిడి శ్యామ్, సీహెచ్ రాంబాబు, చంద్రబాబు, సాంబశివరావు పాల్గొన్నారు.

ప్రజా సేవే జనసేన లక్ష్యం

విశాలాంధ్ర-తాడేపల్లి : పేద ప్రజలకు సేవ చేయడమే జనసేన పార్టీ లక్ష్య మని ఆ పార్టీ తాడేపల్లి మండల అధ్య క్షులు సామల నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని ప్రాతూరు గ్రామ సచివాలయం వద్ద జనసేన రాష్ట్ర నాయకులు చిల్లపల్లి శ్రీనివాసరావు స్ఫూర్తితో ప్రాతూరు జనసేన పార్టీ గ్రామ పార్టీ, రావెళ్ల కంటి ఆసుపత్రి, సిటీ క్యాన్సర్ ఆసు పత్రి సంయుక్త సహకారంతో జనసేన నాయకులు ఉచిత మెడికల్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంపును జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు ప్రారంభించా రు. ఆయన మాట్లాడుతూ ప్రాతూరులో కంటి, గుండె, క్యాన్సర్ వంటి సమ స్యలపై ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం సామాన్య, పేద ప్రజల కు ఉపయోగపడుతుందని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. చవ్వాకుల కోటేష్ బాబు, బడే కోమలి, శీర్ల లాల్ చంద్, మున్నా శ్రీనివాస్, అమ్మిశెట్టి సురేష్, జొన్న రాజేష్, ఇంద్ల జగదీష్, పాటి బండ్ల. వెంకటేశ్వరరావు, దావులూరి శ్రీనివాసరావు, సంకురు నాని, సంకురు విజయ సాగర్, యాదల అభిషేక్, కళ్యాణం చంద్రశేఖర్, యాదల అభిషేక్ నంద, దావులూరి సాయి, దావులూరి సుబ్బు, మేళం రాజా, కిషోర్ బాబు, ప్రాతూరు రాజా, కళ్యాణం చంద్రశేఖర్, సుధీర్, సాయి, గణేష్, మొషేరాజ్, వాసు, గోపీ తదితరులు పాల్గొన్నారు.

చర్చికి లోకేష్ గ్రానైట్ అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి : చినకాకానిలో నూతనంగా నిర్మిస్తున్న పునీత జోసెఫ్ చర్చికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ సొంత నిధులతో గ్రానైట్ అందజేశారు. చర్చి ఫ్లోరింగ్‌కు అవసరమైన రూ.7 లక్షల విలువ చేసే గ్రానైట్‌ను తన సొంత నిధులతో కొనుగోలు చేయించి ఆదివారం స్థానిక నాయకులు ద్వారా చర్చి నిర్వాహకులకు అందజేయించారు. చర్చి నిర్మాణానికి గ్రానైట్ అందించాలని స్థానిక నాయకుల ద్వారా నిర్వాహకులు, సంఘ పెద్దలు మంత్రి నారా లోకేష్‌ను కోరగా స్పందించిన ఆయన రూ.7 లక్షలు వెచ్చించి గ్రానైట్‌ను పంపించారు. చర్చి నిర్వాహ కులు, సంఘ పెద్దలు మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ చిన్నపురెడ్డి మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందే చర్చి నిర్మాణానికి సహా య సహకారాలు అందిస్తానని మాట ఇచ్చారని ఆ మాట ప్రకా రమే గ్రానైట్ అందజేసి మాట నిలబెట్టుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు గుమ్మా హరి బాబు, ఉపాధ్యక్షులు పలగాని వెంకట నాగబాబు, పొన్నె కంటి సాంబశివరావు, మల్లవరపు చినబాబు, ఈపూరు మరియదాసు, కొప్పాకల ఓంకార్, కటారి జోజి, పత్తిపాటి బాలయేసు, ఎండూరు సత్యనారాయణ, సంఘ పెద్దలు పాల్గొన్నారు.

నంబూరులో ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర- పెద కాకాని : మండల పరిధి లోని నంబూ రు పంచా యతీ కార్యా లయంలో ఆదివారం సమగ్ర హాస్పటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు డాక్టర్ వాసు బాబు, ఆర్థోపెడిక్ ఎము కల వైద్య నిపుణులు డాక్టర్ షేక్ జాన్ షాహిద్, షుగర్ థైరాయిడ్ అన్ని రకముల సాధారణ సమస్యల వైద్య నిపుణులు డాక్టర్ బి.సాంబశివరావు పాల్గొని పేషెంట్ల కు ఉచితంగా షుగరు, బీపీ, ఈసీజీ, టెస్టులు ఉచితంగా నిర్వహించి మందులు అందజేశారు.

మత్స్యకారుల భృతి రూ.20 వేలు పెంచడం హర్షణీయం

విశాలాంధ్ర - రేపల్లె : కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు ఇచ్చే భృతి 10 వేల నుండి 20 వేల రూపాయలకు పెంచుతూ ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా కూటమి ప్రభుత్వం మత్స్యకార కుటుంబాలకు వారి ఖాతాల్లో జమ చేయడం హర్షణీయమని ఆంధ్ర ప్రదేశ్ పీతల మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ రాష్ట్ర అధ్యక్షులు కోపనాతి నాగబాబు అన్నారు. రేపల్లె నియోజకవర్గం కొత్తపాలెం గ్రామంలో ఆదివారం నాడు మత్స్యకారుల కుటుంబాలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ తీర ప్రాంతం 970 కిలో మీటర్లు విస్తీర్ణంలో మత్స్యకారులు వారి కుటుంబాలు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వం సీఎం నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ చొరవ తీసుకుని గత వైసీపీ ప్రభుత్వం లో పదివేల రూపాయలుగా ఉన్న మత్స్యకార భరోసా మొత్తాన్ని ఈ ఏడాది నుండి మత్స్య కుటుంబాలకు 20 వేల రూపాయలు పెంచుతూ వారి ఖాతాల్లో జమ చేయడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఆ యా మత్స్యకార కుటుంబాలు ని వసించే గ్రామాల్లో పండుగ వాతావ రణం నెలకొందని నాగబాబు ఈ సందర్భంగా ప్రస్తావించారు.జాతీయ మత్స్యకార దినోత్సవం శుభాకాంక్షలు మత్స్యకార సోదరీ సోదరీమణులకు నాగబాబు తెలిపారు.

కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల ఆవోపా లో వేసవి కాలంలో 2005 నుండి విద్యార్థులకు కంప్యూటర్ కోర్సులైన ఎంఎస్ ఆఫీస్, డీటీపి, ట్యాలీ లలో మొహియుద్దీన్ ఆధ్వర్యంలో శిక్షణను అందిస్తున్నారు. సమ్మర్ కంప్యూటర్ తరగతులను వలివేటి మహాత్మా గాంధీ, లీలావతి ఆవోపా కేంద్రంలో ప్రారంభించారు. మొత్తం 7 బ్యాచులలో 140 మందికి శిక్షణను ఇవ్వడానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వలివేటి మురళీ కృష్ణ మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యార్థులకు ఉపయోగ పడే విధంగా కంప్యూటర్ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. శిక్షణ అనంతరం పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణత సాధించిన వారికి సర్టిఫికెట్లు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పి శ్యామ సుందరరావు, పీ వెంకట రామయ్య, కె ఏకాంబరేశ్వర బాబు, తదితరులు పాల్గొన్నారు.

కత్తితో దాడి చేసిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలోని ఏడో వార్డులో శనివారం హత్యా యత్నం జరిగిన సంఘటనలో దేవరపల్లి నవీన్ కుమార్ అనే యువకుడిపై కత్తితో విచక్షణ రహితంగా నరికి తీవ్ర గాయాలకు పాల్పడిన దేవరకొండ కోటేశ్వరరావును ఆదివారం రేపల్లె పోలీసులు అరెస్ట్ చేసినట్లు రేపల్లె సీఐ మల్లికార్జునరావు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రేపల్లె డి.ఎస్.పి ఎ శ్రీనివాసరావు పర్యవేక్షణలో నిందితుడు లక్ష్మణరావును అరెస్ట్ చేసి మేజిస్ట్రేట్ ఎదుట కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారని సిఐ తెలిపారు.

భక్తి శ్రద్ధలతో శివ కళ్యాణం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : విశ్వావసు నామ సంవత్సరం చైత్రమాస మాస శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చీరాలలో కొలువై ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారికి కళ్యాణ మహోత్సవాన్ని భక్తి శ్రద్ధలతో ఆలయ అర్చకులు స్వర్ణ జగదీష్ కుమార్, భాస్కర శర్మలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. స్వామి వారిని దేవేరులను ప్రత్యేక మంటపం లోకి వేంచేపు చేసి వేద మంత్ర పారాయణలతో సుమంగళ వాయిద్యాల మధ్య శాస్త్రోక్తంగా కళ్యాణం జరిపించారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు, మహిళలకు కళ్యాణ అక్షతలు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

మెడికల్ క్యాంపుకు విశేష స్పందన

విశాలాంధ్ర - చెరుకుపల్లి : గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు ఉపయోగపడేలా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయటం అభినందనీయమని రేపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మతి భాస్కరరావు అన్నారు. ఆదివారం స్థానిక ఐలాండ్ సెంటర్లో మండల జనసేన పార్టీ అధ్యక్షుడు దూళ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా మెడికల్ క్యాంపు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేష్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఎన్నో ప్రజాప్రయోజన కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు రానున్న రోజుల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ శిబిరంలో ప్రముఖ వైద్యులు పి సౌజన్య, ముఖేష్ లు పలు రకాల రోగులకు ఉచితంగా పరీక్ష నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ జనసేన పార్టీ నాయకులు జజ్జర శ్రీనివాసరావు (కాంతయ్య) పుల్లగుంట శ్రీనివాసరావు, హనుమంతరావు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విధానంతో పెన్షనర్లకు అన్యాయం

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆందోళన

విశాలాంధ్ర - మార్టూరు : ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సివిల్ సర్వీస్ రూల్స్ 1972 సవరణ చట్టం విశ్రాంత ఉద్యోగుల పాలిట శాపమని చట్టాన్ని అమలు చేయకుండా ఆపాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం మార్టూరు యూనిట్ అధ్యక్షులు కొరిటేల రామారావు డిమాండ్ చేశారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల సమావేశం హాలులో ఆదివారం నిర్వహించిన యూనిట్ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సవరణ చట్టం ద్వారా ప్రతి ఐదు సంవత్సరములకు ఒకసారి ప్రభుత్వం చేపట్టే పిఆర్సి నుండి విశ్రాంత ఉద్యోగులను మినహాయించి సర్వీసు లో ఉన్న ఉద్యోగులకు మాత్రమే పిఆర్సి వర్తించేలా కేంద్ర ప్రభుత్వం చట్టం చేయటం వలన పెన్షనర్లకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తపరిచారు. వేతన సవరణ చట్టం అనేది ఉద్యోగులకు కాలానుగుణంగా, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం కల్పిస్తూ వస్తున్న సౌకర్యము అని దీని నుండి విశ్రాంత ఉద్యోగులను మినహాయించటం వారి పట్ల వివక్ష చూపటమేనని ఆయన అన్నారు. వృద్ధాప్యంలో పెన్షనర్లు పిల్లల చదువులు, పెళ్లిళ్లు,అనారోగ్యపరమైన సమస్యలు ఎదుర్కొంటూ ఉంటారని పిఆర్సి సవరణ చట్టం నుండి విశ్రాంత ఉద్యోగులను మినహాయించటం వారికి అదనపు భారం అవుతుందని ప్రభుత్వం ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ పెన్షనర్లకు వర్తించనున్న ఈ చట్టాన్ని తరువాత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అమలు చేసే ప్రమాదాలు ఉన్నాయని విశ్రాంత ఉద్యోగులంతా ఏకమై దీనిని ఖండిస్తూ అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లా ఇశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రావుల బాపయ్య చౌదరి, ఎం. ఎస్. చిట్టీ బాబు, ,పి.శివరామ కోటేశ్వరరావు, మర్రి కోటేశ్వరరావు,పి.అంకయ్య, వెంకటేశ్వర్లు, రాజేంద్రబాబు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : ప్రతి సంవత్సరం ఏప్రిల్ 15 వ తేదీ నుండి ప్రారంభమయ్యే వేట నిషేధ కాలంలో మత్స్యకారులకు వేట విరామ భృతిని ప్రభుత్వం అందిస్తుంది. ఈ సంవత్సరం మత్స్యకారులకు భృతి క్రింద రూ.20000 లను వారి బ్యాంకు ఖాతాలకు జమ చేసింది. ఈ సందర్భంగా చీరాల మండలం వాడరేవు సముద్ర తీరాన మత్స్యకార యార్డు వద్ద వేట విరామ భృతి అందించిన కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మత్స్యకారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చిత్రాలతో ఉన్న ఫ్లెక్సీ ఫ్రేమ్ కి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ పెంచిన వేట భృతి అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. వాడరేవు మాజీ సర్పంచ్ ఎరిపిల్లి రమణ, పిక్కి కోదండం, రామకృష్ణ, జనసేన విజయ్, చిన్నారావు, గురన్న, అప్పారావు, గోసాల శీను, ఏసోబు, మహేష్ బాబు, బుల్లియ్య, అధిక సంఖ్యలో మత్స్యకారులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : ఆత్మీయ పలకరింపులు, కుశల ప్రశ్నలు, 15 సంవత్సరాల తర్వాత కలుసుకున్న మిత్రుల ఆనంద ఆశ్చర్యాలకు లోనైనా వేళ సాయంత్రం వరకు సంతోషంతో గడిపారు. చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2009-10 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యా ర్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మొదటిగా ఆ సంవత్సరంలో వారికి విద్యను బోధించిన గురువులను ఘనంగా సన్మానించారు. అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు అల్లపర్తి ఆంజనేయులు ప్రస్తుత ప్రధానోపాధ్యాయులు కాటూరు లక్ష్మీ నారాయణ, వెంకట్రావు, ఉరవకొండ శ్రీను, రవిబాబు , వెంకట్రావులను సన్మానించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి మరొకరికి తీవ్రగాయాలు

విశాలాంధ్ర - బాపట్ల : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్రగాయాలైన సంఘటన సంఘటన బాపట్ల మండలం ముత్తాయపాలెం సమీపంలో శనివారం అర్ధరాత్రి జరిగింది. బాపట్ల పట్టణం పటేల్‌నగర్ రెండవ లైనుకు చెందిన పెరుమాళ్ల అజయ్‌కుమార్, బాపట్ల మండలం రామ్‌నగర్‌కు చెందిన దండుప్రోలు కృపారావు కారులో రామ్‌నగర్ వెళుతుండగా ముత్తయపాలెం వద్ద కారు అదుపు తప్పి రోడ్డు పక్కన ఉన్న విద్యుత్తు స్థంబాన్ని బలంగా ఢీకొనటంతో స్థంభం విరిగిపోగా కారు ఫల్టీలు కొటింది. దీంతో దండుప్రోలు కృపారావు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రగాయాలైన పెరుమాళ్ల అజయ్‌కుమార్‌ను స్థానికులు 108లో ఏరియా వైద్యశాలకు తరలించగా మెరుగైన చికిత్స కోసం చీరాల ప్రవేటు వైద్యశాలకు తరలించి చికిత్స పొందుతున్న తెలిసింది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

నల్లబర్లీ పొగాకు రైతులతో నేడు సమావేశం

విశాలాంధ్ర - ఇంకొల్లు : నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేయాలని కోరుతూ సోమవారం రైతులతో సమావేశంలో నిర్వహించనున్నట్లు ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి. హనుమారెడ్డి తెలిపారు. ఇంకొల్లు మండలంలో ఆదివారం ఆయన పలు గ్రామాల్లో పర్యటించి బర్లీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పర్చూరులో ఉదయం 10 గంటలకు అద్దంకమ్మ కళ్యాణ మండపంలో రైతులతో సమావేశం జరుగుతుందన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 2 గంటలకు ఇంకొల్లు గ్రామంలోని బాలికోన్నత పాఠశాలలో జరుగుతుందని రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకువెళ్దామని తెలిపారు. అదేవిధంగా ఉల్చి చెక్‌డాం నిర్మించడంలో విజయం సాధించామన్నారు. మన సమస్యలపై గళమెత్తి నినదించి పరిష్కరించుకుందామని అధిక సంఖ్యలో రైతులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చెరుకూరి వాసు శ్యామల మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.